ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ప్రజల సమస్యలు వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సింహాద్రిపురం : ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తెలికి గ్రామంలో ఆయన పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయ అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో తాగునీటి పైపులైన్ దెబ్బతిందని దాని స్థానంలో కొత్త పైపులైన్ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త పైపులైన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామానికి చెందిన 18 ఎళ్ల వంశీ తెలియని జబ్బుతో బాధపడుతుండంతో తల్లిదండ్రులు ఎంపీకి విన్నవించారు. హైదరాబాదులోని ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులతో మాట్లాడి పంపించారు. ఎస్సీ కాలనీలో రామ దేవాలయం ఆగి పోయిందని దేవాలయాన్ని పునఃప్రారంభించాలని మహిళలు కోరగా వెంటనే ఆయన స్పందించి రెండు రోజుల్లో ఆలయ పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉపమండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఆర్టికల్చర్ మెంబర్ ప్రసాద్‌రెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, చప్పిడి బాబురెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, పి.శివారెడ్డి, జయశేఖరరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య

ఎర్రగుంట్ల : రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య తెలిపారు. శనివారం ఎంపీడీఓ సభాభవనంలో మండలాధ్యక్షురాలు మూలె లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ ఆర్టీపీపీ నుంచి వస్తున్న ఫ్లైయాష్ బూడిదను టిప్పర్లలో సరిగ్గా కప్పుకోకుండా పోవడంవల్ల రోడ్లపై దూళి పడుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ఆర్టీపీపీ అధికారులకు ఈ సమావేశం నుంచి నోటీసులు జారీ చేయాలన్నారు. ఐసీడీఎస్ పరిధిలోని టీచర్లు చాలా మంది కేంద్రాలకు పోవడంలేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. విద్యుత్ శాఖ రూరల్ ఏఈ పోస్టును భర్తీ చేయాలన్నారు. ఎంపీడీఓ ఎస్.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు ఎంపీడీఓ కార్యాలయంకు వచ్చి బయోమెట్రిక్ వేసి అటెండెన్స్ వేయాలన్నారు. హౌసింగ్ ఏఈ నాగజ్యోతి మాట్లాడుతూ చిలంకూరు, కలమల్ల గ్రామాల పరిధిలో జగనన్న కాలనీలో నీటి లీకేజీలు అధికంగా ఉన్నాయన్నారు. పంచాయతీరాజ్ ఏఈ వినయ్‌కుమార్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పనులు జరుగుతున్నాయని, ఐదు గ్రామ సచివాలయాలకు గాను రూ.79 లక్షలు వచ్చిందన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ సుబ్బయ్య, ఎంఈఓ సుబ్బారావు, వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, మైలవరం ఇరిగేషన్ శాఖ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధి శాఖ ఈసీ అమృతవల్లి, పోట్లదుర్తి వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, చిలంకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సురేష్మాలతో పాటు ఆర్టీసీ, ఐసీడీఎస్, డ్వాక్రా శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : ఈనెల 6వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు మైలవరం మండల సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు మండల ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని మండల ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అధ్యక్షతన నిర్వహిస్తారని మండలంలోని అధికారులు మండలానికి సంబంధించిన సమాచారంతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యార్థుల హక్కులను పరిరక్షించాలి

పెద్దముడియం : విద్యార్థుల హక్కులను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులదే అని స్టేట్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ కమిషన్ మెంబర్ లక్ష్మిదేవి తెలిపారు. శనివారం ఆమె మండలంలోని పలు అంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో, వారి తల్లితండ్రులతో సమావేశమై వారి హక్కులను గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ రాజేశ్వరిదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శనగల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

పులివెందుల రూరల్ : మండలంలో రైతులు పండించిన శనగ, మినుము పంటలను ప్రభుత్వం కోనుగోలు చేయడానికి రైతులు తమ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మెరకు రైతులు పండించిన శనగ, మినుములు కొనుగోలు చేయడానికి తప్పని సరిగి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

పెద్దనపాడులో పోలీస్ కళాజాత

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో పోలీస్ కళాజాత నాటక ప్రదర్శన శనివారం రాత్రి జరిగింది. ఎర్రగుంట్ల పట్టణ సీఐ మంజునాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ముఠాకక్షలు వీడి ప్రశాంతంగా జీవించాలని పోలీస్ వారు కళాజాత బృందం నాటక ప్రదర్శనతో ప్రజలలో అవగాహన పెంచుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని ఎంపీకి వినతి

వేంపల్లె : ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో పనిచేస్తున్న హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది వేతనాలు పెంచాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శనివారం సింహాద్రిపురం మండలంలోని తెలికి గ్రామంలో వారు ఎంపీని కలసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు పెంచిన విధంగా తమకు పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీని వారు కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ట్రిపుల్‌ఐటీ వైస్‌ఛాన్సులర్ హేమచంద్రారెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు.

నేడు చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు రాక

పులివెందుల : స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు పెదాలు, నోట్లో పక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సబ్బం(శోభి), మాగురు (మంగు), అలర్జీ, అనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కోరుకుట, జుట్టు రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ మచ్చలు, కుష్ఠు, తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే మెదడు, వెన్నెముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు న్యూరోసర్జన్ క్రాంతికుమార్ వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.అలాగే కర్నూల్ జిల్లా విశ్వభారతి ఆసుపత్రి నుంచి గుండె వైద్య నిపుణులు డాక్టర్ హితేష్, వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, వైద్యాధికారి

చెన్నూరు : స్థానికంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలు అందుతున్నాయని మండల వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు తెలిపారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందజేయడం జరుగుతోందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం చెన్నూరు టౌన్, మైనార్టీ కాలనీ, కొండపేట, బలసింగాయపల్లె, కనపర్తి తదితర గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఇటీవల పీహెచ్‌సీ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకు పోవడంతో పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.2.50 కోట్లకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని, త్వరలో మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఎంపీపీ తెలిపారు. అలాగే ఇక్కడ ఓపీతో పాటు ప్రతి సోమవారం చర్మవ్యాధుల వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు అందుబాటులో ఉంటారని, ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న లక్ష్మీదేవి

జమ్మలమడుగు : విద్యార్థుల హక్కులను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు లక్ష్మీదేవి తెలిపారు. శనివారం ఆమె పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు, గూడెంచెరువులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలతోపాటు అహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయిలోకి రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై కేంద్ర బృందం విచారణ



రికార్డులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

లింగాల : మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఉపాధిహామీ పనులపై శనివారం కేంద్రబృందం విస్తృతస్థాయి విచారణ నిర్వహించింది. మండలంలోని మురారిచింతల, కోమన్నూతల, పార్నపల్లి, సచివాలయాలలో కేంద్ర బృందం సభ్యులు సీసీఆర్ సింహ, బేహ్రాలు లబ్దిదారుల సమావేశాలను నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, పింఛన్లు మంజూరు, పక్కాగృహాలు, డ్వాక్రా రుణాలు, రోడ్లు, భవణాలు, వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ తదితర అంశాలపై విచారించారు. అనంతరం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి విద్యార్థులతో చర్చించారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఉపాధి హామీ ఏపీడీలు, ఎంపీడీఓ సురేంద్రనాథ్, హెచ్‌ఓ రాఘవేంద్రారెడ్డి, ఏఓ రమేష్, పంచాయతీరాజ్ ఏఈ మనోహర్‌రెడ్డి, మండలస్థాయి, గ్రామస్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

8న గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట–బుగ్గలేటిపల్లి సరిహద్దుల్లోని శ్రీ గంగమ్మతల్లి ఆలయంలోని హుండీలను ఈనెల 8న లెక్కించనున్నట్లు ఆలయ చైర్మన్ పార్వతమ్మగారి విశ్వనాథ్‌రెడ్డి, ఈఓ పి.సురేష్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దాతలు, భక్తులు పాల్గొనాలన్నారు.

నేడు మాఘ పౌర్ణమి వేడుకలు

వేంపల్లె : మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం వేంపల్లె పట్టణంలోని షిర్డి ఆలయంలోను, గౌరినగర్‌లోని రామాలయంలో మాఘ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు.

బాలికకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మగూడూరులో ఆంజనేయస్వామి విగ్రహ విష్కరణకు వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి అదే గ్రామానికి చెందిన శ్రావణి ఆరోగ్య విషయమై ఆమె తల్లిదండ్రులు తీసుకువచ్చారు. శ్రావణికి 2017లో వెన్నెముకకు చికిత్స చేశారని చికిత్స విఫలం కావడంతో నడవలేనిస్థితిలో ఉందని, నెలకు రూ.13వేలు వైద్య ఖర్చులు అవుతున్నాయని వారు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీ శ్రావణికి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

క్లుప్తంగా

నేడు తురకపల్లె దర్గాలో ఉరుసు



తురకపల్లెలో వెలసిన సయ్యద్ మహమ్మద్ షా దర్గా

కమలాపురం : మండల పరిధిలోని తురకపల్లెలో వెలసిన హజరత్ సయ్యద్ మహమ్మద్ షా స్వామి వారి ఉరుసు మహోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి ఏడు లాగా ఈ ఏడాది కూడా ఉరుసు మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఉరుసు మహోత్సవాలను నిర్వహిస్తామని వారు తెలిపారు. స్వామి వారికి గంధం ఎక్కించడంతో పాటు పూల చాదర్లు సమర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా కాశిరెడ్డినాయన ఆరాధన మహోత్సవం



ప్రత్యేక అలంకరణలో కాశిరెడ్డినాయనస్వామి

చింతకొమ్మదిన్నె : మండలంలోని గూడవాండ్లపల్లిలో వెలసిన కాశిరెడ్డినాయన 26వ ఆరాధన మహోత్సవాన్ని శనివారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారిని ప్రత్యేక పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

బుడ్డశనగ పంటకోత ప్రయోగం



బుడ్డశనగ పంట కోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

పెండ్లిమర్రి : రబీలో సాగు చేసిన బుడ్డశనగ పంట కోత ప్రయోగం శనివారం రంపతాడు గ్రామ పొలాల్లో నిర్వహించారు. పంటకోత ప్రయోగాన్ని జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు తనిఖీ చేశారు. పంట 5x5 మిటర్ల చుట్టు కొలతలలో కీలో 3.600 గ్రాములు దిగుబడి వచ్చిందన్నారు. వాటి వివరాలను ఇన్సూరెన్స్ కంపెనీకి నివేదిస్తామన్నారు. వాటి ఆధారంగానే రైతులకు పంటల బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బ్లెస్సీ, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, ఎంపీఈఓలు రైతులు పాల్గొన్నారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



బీడీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని బీడీ కాలనీలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రాన్స్‌కో అధికారులు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు మాజీ జడ్పీటీసీ సభ్యుడు మస్తానయ్య తెలిపారు. ఇటీవల బీడీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించిన సమయంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. దీంతో విద్యుత్ అధికారులు రెండు రోజుల క్రితం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు ఆయన పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పశ్చిమ రాయలసీమ వైఎస్సార్ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఇందులో భాగంగా పలు వార్డులలో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు కోడి రమణ, కొండలర్రావు, కోఆప్షన్ చంద్రమౌళి, నాయకులు చంద్రమౌళి, సంపత్, దశరథరామిరెడ్డి, తిరుమలేశు, బాషా, కిషోర్, రాజేష్, చందు తదితరులు ప్రచారంలో పాల్గొని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఘనంగా వేంకటరమణుడి బ్రహ్మోత్సవాలు



చంద్రప్రభ వాహనంపై పురవీధులలో వేంకటరమణుడు

పులివెందుల టౌన్ : శ్రీవేంకటరమణుడి ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ వేంకటరమణుడు పగలు సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై కొలువు తీరి భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ పురవీధులైన పూలంగళ్ల సర్కిల్, మెయిన్ బజార్, ముత్యాలవారివీధి, గాడిచర్లవీధి, అమ్మవారిశాల వీధులమీదుగా భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు.

నేడు బ్రహ్మరథోత్సవం

బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు ఆదివారం మాగశుద్ధ పౌర్ణమిరోజున శ్రీ వేంకటరమణుడు బ్రహ్మరథంపై పట్టణ పురవీధులలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 9గంటల నుంచి బ్రహ్మ రథోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆలయ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిలు రథోత్సవాన్ని ప్రారంభించనున్నారు. గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన, కళా బృందం తదితర కళాబృందాలు రథోత్సవం వెంట పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

శాస్త్రోక్తంగా పుత్ర కామేష్టి హోమం



హోమాలను నిర్వహిస్తున్న వేద పండితులు

వల్లూరు : పాపాఘ్ని నది తీరాన మండలంలోని పైడికాలువ గ్రామంలో వెలిసిన శ్రీ రాజ్యలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవ, కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం పుత్ర కామేష్టి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి హరినారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రాలతో హోమాన్ని నిర్వహించారు.

నేడు కల్యాణోత్సవం

ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వాముల కల్యాణ మహోత్సవం జరుగుతుందని ఉత్సవ సేవా సమితి సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం వుంటుందని తెలిపారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు.

సంక్షేమపథకాల అమలులో ముందంజ

ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి



ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ముద్దనూరు : పేదలకు సంక్షేమపథకాలు అమలు చేయడంలో గత ప్రభుత్వాల కంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందంజలో వుందని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఎల్‌ఎం కాంపౌండ్‌లో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, సర్పంచ్ బోనం సరళతో కలసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పథకాలు అందని వారికి పథకాలు అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఆయన రూ.7లక్షల 50 వేల విలువచేసే డీఏఎఫ్ నిధులతో రక్షిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగమల్లమ్మ, పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, సుమంత్, వీరాంజనేయ రెడ్డి, గుర్రప్ప, నవజ్యోత్‌రెడ్డి, రమేష్, బద్రి, జానీ, వినోద్, వినయ్, సురేష్, అశోక్, సాలం, మోసే తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపాలిటీలో రోడ్ల విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్ నందు ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డిలతో కలసి ఆయన మాట్లాడుతూ స్థానిక గాంధీ సర్కిల్ నుంచి మార్కెట్ యార్డు వరకు రోడ్ల విస్తరణ జరుగుతుందని అందుకు స్థలాలు, ఇళ్లను కోల్పోవు యజమానులు తమ దస్తావేజుల జిరాక్సు కాపీలను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అలాగే రింగ్‌రోడ్‌కు ఇరుపక్కల ఉన్న భూముల యజమానులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పులివెందుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలకు శ్రీచైతన్య విద్యార్థులు



ప్రతిభా అవార్డులతో విద్యార్థులు

వేంపల్లె : జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. జనవరి 30న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో అండర్ 14 విభాగంలో పాఠశాల విద్యార్థులు 11 మంది పాల్గొని విజేతలుగా నిలిచారు. అందులో 5 మంది విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. బాలుర విభాగంలో ప్రశాంత్, మోహన్‌రెడ్డి, బాలికలు విభాగంలో తరుణి, లక్ష్మిజాన్సీ, ఉదయ్ దీప్తి, పూజిత, భవిత, బ్రాహ్మణి, హర్షిత, జాష్మిలు పాల్గొని ప్రతిభ చూపారు. వీరి ఎంపీక పట్ల డైరెక్టర్లు, చైతన్యరెడ్డి, చైతన్‌రెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మనోధైర్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చు



మాట్లాడుతున్న వైద్యురాలు సుకన్య

పులివెందుల రూరల్ : మనోధైర్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చునని వైద్యురాలు సుకన్య అన్నారు. శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత సేవాసమితి ఆధ్వర్యంలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్యాన్సర్ వ్యాప్తి, నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మహిళల్లో నోటి, రొమ్ము, గర్భాశయ సంబంధిత, క్యాన్సర్లు ప్రమాదంగా మారాయన్నారు. మొదటి దశలోనే తెలుసుకుంటే ఎటువంటి ప్రాణనష్టం జరగదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సేవా సమితి అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.